VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

సంపుటి 24 సంచిక 147 | విజయవాడ 2-9-74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

704515

త్వరలో బంగ్లాకు చైనా గుర్తింపు

ఢాకా, సెప్టెంబరు 1

బంగ్లాదేశ్‌ను చైనా యీ నెల మధ్య భాగం నాటికి గుర్తించ వచ్చునని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. గుర్తింపు వార్త సంబంధాల ఏర్పాటుకు సంబంధించిన అంశాలను రంగూన్‌లో త్వరలో రెండు దేశాల సీనియర్ అధికారుల మధ్య జరుగనున్న సమావేశంలో తుది రూపం యివ్వబడుతుందని యీ వర్గాలు తెలియ చేశాయి.

నాగార్జున విశ్వవిద్యాలయంగా గుంటూరు పి. జి. కేంద్రం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 1

గుంటూరు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం వచ్చే విద్యా సంవత్సరంనుండి నాగార్జున విశ్వవిద్యాలయంగా మార్పు చెందుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ప్రకటించారు.

ఇక్కడికి 12 మైళ్ళ దూరంలో విజయవాడ, గుంటూరు మధ్య పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్ర భవనాలకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు.

పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాన్ని పరిశీలించ వలసిందిగా విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్‌ను కోరామని, త్వరలో మిగతా ఏర్పాట్లు ప్రారంభించగలమన్నారు. నేడు శంకుస్థాపన చేసిన కేంద్రం స్వంత భవనాలను నిర్మించు కొనేందుకు విరాళాలు యివ్వవలసిందిగా గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాప్రజలకు విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయానికి "నాగార్జున" పేరు పెట్టాలని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నానన్నారు. అందరూ దీనిని ఆమోదించగలరని ఆశిస్తున్నానన్నారు. అర్హులైన ప్రతిభావంతుల్ని రాష్ట్రం లోనే పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సు పూర్తిచేసు కొనేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించ గలదని, యందుకు అవసరమైన విధులను తేటాయించగలదని చెప్పారు.

ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, వర్గల్, నెల్లూరు, కడప, కాకినాడ, ఏలూరు, ఒంగోలులో పి. జి. కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వాగ్దానం చేశారు.

శంకుస్థాపన సభకు అధ్యక్షత వహించిన విద్యా మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగిస్తూ కేంద్రం భవనాల నిర్మాణానికి రు. రెండు కోట్లు అవసరమని, యిప్పటికి రు. 20 లక్షల వాగ్దానాలు వచ్చాయని చెప్పారు.

గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. కుందయ్య ప్రసంగిస్తూ జిల్లాలో 227 మంది వ్యక్తులను, సంస్థలను విరాళాలకోసం కలుసుకున్నామని రు. 16 లక్షల వాగ్దానాలు రు. 589 నగదు అభించాయని చెప్పారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ యల్. బుల్లయ్య స్వాగతం చెబుతూ పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్ర చరిత్రను వివరించారు. ప్రస్తుత సంవత్సరంలో ఆర్ట్సు, కామర్సుసీట్లు 700 వుండగా 4 వేలఅప్లికేషన్లు, 600 సైన్సు సీటు వుండగా 2000 అప్లికేషన్లు వచ్చాయని చెప్పారు. పి. జి. కేంద్రాలను అభివృద్ధి చేయవలసిన అవసరతను యిది తెలుపుతున్నదన్నారు.

కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలో పి. జి. కేంద్రాలను ప్రారంభించటానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ జనమోహన వెంకట్రావు, ఆరోగ్యశాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు, దేవాదాయశాఖమంత్రి శ్రీ మూల్య నారాయణరాజులు వేదిక నలంకరించారు.

విరాళాలు

గుంటూరు పి. జి. కేంద్రం భవనాల నిర్మాణానికి ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు విరాళాలు ప్రకటించారు.

ఇంతకుపూర్వం అందజేసిన రు. 25 వేలుగాక గ్రంథి. మంగరాజు ట్రస్టుద్వారా మరో రు. 25 వేలు యిస్తున్నట్లు పూర్ణ పిలింస్ అధినేత శ్రీ కె. కామరాజు ప్రకటించారు.

వీమవరం డి యస్. ఆర్. కళాశాల కాకవాహన కళాశాల, కె. వి. యస్ కళాశాల తెనాలి వి. యస్. ఆర్. కళాశాల పొన్నూరు వి. వి. యస్. కళాశాల యూ. మాన్యాలు తలా రు. 25 వేల విరాళాన్ని ప్రకటించాయి. స్వాతంత్ర్యయోధుడైన శ్రీ మాగంటి మాదనరావు సంవత్సరాకియ పెన్షన్ రు. 2400 యిచ్చారు.

ఇంతకుపూర్వం యిచ్చిన రు. 25 వేలు గాక మరో రు. 25 వేలు యిస్తున్నట్లు శ్రీ తెల్లాకుల జాన్సన్ ప్రకటించారు. వలపుపు సందాయతినమి అధ్యక్షులు తలా రు. 1116 యిచ్చారు.

పి. జి. కేంద్ర ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీ యస్. దత్ వందనసమర్పణచేశారు.

ప్రతిపక్షాలకు ప్రధాని ఆహ్వానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

పిక్కింటి బిల్లుపై రేపు జరిగే చర్చలో పాల్గొనవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రతిపక్షాలను ఆహ్వానించారు.

భారత్‌లో సిక్కింను అసోసియేట్ స్థానం కల్పిస్తూ రేపు పార్లమెంటులో రాజ్యాంగ సవరణబిల్లు ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న దృష్ట్యా ప్రధాని ఆ సమస్యపై చర్చలకు ప్రతిపక్షాలను ఆహ్వానించారు.

కింగ్ మృతికి సంతాపం

న్యూజిలాండ్ ప్రధాని కిర్క్ మృతిపట్ల ప్రధాని శ్రీమతి గాంధీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

వి. పి. నాయక్ ఘెరావ్

బొంబాయి, సెప్టెంబరు 1

పూణేలో పెరుగుతున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌ని నేడు ఆందోళనలో అధిక ధరల వ్యతిరేక ప్రదర్శకులు ఘెరావ్ చేశారు.

ప్రదర్శకుల్లో మహిళలుకూడా ఉన్నారు. పోషకులు శాసనపత్రాలను శ్రీ మతి మృణాల్‌గోరే ఘెరావ్‌కు నాయకత్వం వహించారు.

ప్రదర్శకులపై పోలీసులు లాఠీఛార్జీ చేశారు.

శ్రీ కృష్ణారావు నియామకం

హైదరాబాద్, సెప్టెంబరు 1

రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. కృష్ణారావు నేడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పశ్చిమ విద్యాలయం వైస్ ఛాన్సలర్ పదవి బాధ్యతలను స్వీకరించారు.

ఇవిలోకం

"మాటనిలకడ వుండదామికు, రోజు కొక విధంగామాటలుమారుస్తున్నారు?"

"ఆఁ .. సుప్రీం కోర్టు తీర్పులకే నిలకడ లేదు. మన మాటలు మారడం ఒక లెక్కా !"

హైదరాబాదులో అణుశక్తి ప్రదర్శన

రాష్ట్ర పరిశ్రమలమంత్రిచే ప్రారంభం

హైదరాబాదు, సెప్టెంబరు 1

అణు విజ్ఞాన, సాంకేతిక రంగంలో భారతదేశం సాధించిన అభివృద్ధిని, స్వయం సమృద్ధిని వివరించే అణుశక్తి ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేశారు

అణుశక్తిశాఖ, భారత ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్తంగా ఇక్కడి ఏర్పాటు చేసిన ప్రదర్శన, అణుశక్తిశాఖ దేశవ్యాపితంగా నిర్వహిస్తున్న ప్రదర్శనలలో భాగం.

దేశాభివృద్ధికి అణుశక్తిని పెద్ద యెత్తున వినియోగంలోకి తీసుకురావాలని, అణుశక్తిని సక్రమంగా వినియోగించుకుంటే, దేశం త్వరితగతిని అభివృద్ధిచెందుతుందనీ అన్నారు.

దేశంలో అవసరమైన 80 శాతం బ్రీడర్ రియాక్టర్లను దేశీయంగానే తయారు చేయాలని అణుశక్తిశాఖ ప్రయత్నిస్తోందని అణు యింధన ఉత్పత్తి కేంద్రాల ప్రాజెక్టు ఇంజనీరు శ్రీ హెచ్. పి. కతియార్ ప్రసంగిస్తూ చెప్పారు,

అణు ఇంధన ఉత్పత్తి కేంద్రాల ప్రాజెక్టు తారాపూర్ అణు విద్యుత్ కేంద్రానికి ప్రస్తుతం 45 టన్నులు, రాజస్థాన్ అణు విద్యుత్ ప్రాజెక్టుకు 100 టన్నుల ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తోందని ఆయనచెప్పారు.

ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్లు యికముందు ఘోరిజం ప్రాతిపదికగా పని చేస్తాయని కూడా చెప్పారు.

ఒరిస్సా గవర్నర్‌గా అక్బర్ అలిఖాన్?

న్యూఢిల్లీ, ఆగస్టు 31

ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ ఒరిస్సా గవర్నరుగా నియమించ బడనున్నట్లు ఇక్కడ భావింపబడుతున్నది.

ఇటీవలివరకు ఒరిస్సా గవర్నర్‌గా వున్న శ్రీ బి. డి. జెట్టి ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన విషయం పాఠకులకు విదితమే.

యు. పి. గవర్నర్‌గా ఎవరిని నియమించేదీ ఇంకా తెలియరాలేదు రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తిని గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఏర్పాటు చేయబడు తుందని భావింపబడుతోంది.

ఆఫ్ఘన్ పై బుట్టో ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31

బలూచిస్తాన్, వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో "విచ్ఛిన్న" కార్యకలాపాలకు ఆఫ్ఘనిస్తాన్ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని పాక్ ప్రధాని భుట్టో నేడు ఆరోపించారు.

కరాచీ హైకోర్టు బార్ అసోసియేషన్ ఏర్పాటు విందు సందర్భంగా ప్రసంగిస్తూ ఆఫ్ఘన్ పై ఆరోపణ చేశారు.

విదేశాల నుంచి అదేశాల మేరకే పైన రాష్ట్రాలలో "విద్రోహ, విచ్ఛిన్న కార్యకలాపాలు" జరుగుతున్నవని ఆయన అన్నట్లు పాక్ రేడియో పేర్కొంది.

కుంటిసాకులతో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి కేంద్రం తొంటిచెయ్యి ?

నిర్మాణం 15 ఏళ్ళలోగా జరగదని మంత్రి మాలవ్యా వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 1

అనావృష్టి, వరదలు, ఆయిల్ సరఫరాలలో కొరత దృష్ట్యా వచ్చే 15 సంవత్సరాలలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పటం సాధ్యపడదని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి తమకు చెప్పినట్లు కమ్యూనిస్టుల నాయకుడు శ్రీ పోతిన వెంకటరావు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో తెలియ చేశారు.

గత నెల 27 న ఢిల్లీలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని కలుసుకున్న ప్రతినిధి వర్గానికి పై విషయం తెలియచేయబడింది. ఆ ప్రతినిధివర్గంలో శ్రీ వెంకటరావు, శ్రీ ఎస్. ఆర్. ఎం. యస్. ఆప్పలనాయుడు (యం. పి.), శ్రీ వై. ఈశ్వరరెడ్డి (యం.పి.) వున్నారు.

నెలుదయం జరిగిన ఈ పత్రికాగోష్ఠికి రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వై. విజయకుమార్, శాసనసభ్యులు శ్రీ పి. ఎం. రమణకూడా హాజరయ్యారు.

ఫ్యాక్టరీ నిర్మాణ సందర్భంగా తొలగింపబడినవారిని ఇళ్ళస్థలాలు గురించేయ వద్దని, వారిని భూములను పాగుచేసు కునేందుకు అనుమతింపవలసిందిగానూ తాము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరగలనని కేంద్ర మంత్రి వాగ్దానం చేసినట్లు శ్రీ వెంకటరావు చెప్పారు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం వాయిదా పడినందువల్ల తొలగింపబడిన ప్రజలు యిళ్ళస్థలాలకు గురికావటాన్ని అనుమతించటం జరగదని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు.

కేంద్ర మంత్రి ప్రకటన దురదృష్ట కరమైనదని శ్రీయుతులు వెంకటరావు, విజయకుమార్, పి. ఎం. రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరో 15 సంవత్సరాలలోపు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పబడదని కేంద్ర ఉక్కుమంత్రి ప్రకటించిన దృష్ట్యా, ప్రభుత్వం తలపెట్టిన పునరావాస కార్యక్రమానికి స్వస్తి చెప్పాలని, తొలగింపబడిన వారిని ప్రస్తుత నివాస గృహాల నుండి తరిగి తొలగింపరాదని వారు కోరారు

ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పేవరకు భూములను సాగుచేసుకోవటాన్ని అనుమతింపవలసిందిగానూ, భూములను 1973-74 సంవత్సరాలలో స్వాధీన పరచుకున్నవారు గల రేటును నష్ట పరిహారంగా చెల్లింపాలని వారు కోరారు.

డిమాండ్లు

కేంద్ర ఉక్కు మంత్రి శ్రీ కె. డి. మాలవ్యాకు ముగ్గురు సభ్యులతో కూడిన ప్రతినిధి వర్గం క్రింది కోర్కెలు తెలియజేసింది.

1974 రేట్ల ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. లేదా 1971 ఎప్రిల్ లో వున్న గరిష్ఠ రేటును, అప్పటినుండి భూమి పెరగటం తేదీ వరకు 10 శాతం వడ్డీ చెల్లించాలి.

వారికి ప్రభుత్వం యిళ్ళు కట్టించి యివ్వాలి. లేదా ఆ విధంగా భూములనుండి తరలింపబడిన కుటుంబాలకు, అవసరమైన విధంగా యిళ్ళు కట్టుకోడానికి తగినంత పరిహారం యివ్వాలి.

ప్రతికుటుంబానికి పునరావాసం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రు. 1500 లు అదనపు గ్రాంటు యివ్వాలి.

సిమెంటు, ఐరన్, పారెస్టు టింబరు కంట్రోల్డు రేట్లను అందచెయ్యాలి.

తరలింపబడిన కుటుంబాలలోని విద్యావంతులైన యువకులకు ప్రతి కుటుంబం నుండి ఒక్కొక్క యువకునికి ఉక్కు

మిగతా 2 వ పేజీలో

ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకు తిలోదకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

ఐదవ పంచవర్ష ప్రణాళికలో దేశంలో 8 ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పాలని తలపెట్టినప్పటికి, ప్రస్తుత సూదనంమేరకు పంజాబ్‌లోని భటిండాలో ఒక్క ఫ్యాక్టరీ మాత్రమే ప్రణాళికా కాలంలో నెలకొల్ప బడనున్నది.

విదేశీ మారక ద్రవ్య అవసరాలలో కొరత, ఎరువుల ఫ్యాక్టరీలకు ఇంధనం అయిల్‌ను సరఫరా చేసే మధుర నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పటంలో అనిశ్చిత నీతి యిందుకు ప్రధాన కారణం.

ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకు ఆపాన్ యిస్తానన్న దాదాపు 168 కోట్ల రూపాయల ఋణ సహాయం విదేశీ మారక ద్రవ్య అవసరాలను తీర్చటానికి సరిపోదు.

విత్తనాల ఉత్పత్తి పెంపుకు పథకం

జాతీయ విత్తనాల కార్పొరేషన్ చే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

అధిక దిగుబడినిచ్చే ఆహార పంటల విత్తనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను అధిగమించేందుకు, జాతీయ విత్తనాల కార్పొరేషన్ విత్తనాల ఉత్పత్తిని పెంపుచేసే పథకాన్ని రూపొందించింది.

1973-74 సంవత్సరంలో కాయధాన్యాల విత్తనాలు 45,400 టన్నుల మేరకు ఉత్పత్తి చేయబడినవని, 1974-75 లో వీటిఉత్పత్తిని 3 రెట్లు పెంచుచేయటం జరుగుతుందని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యస్. యస్. మైని తెలియచేశారు.

1974-75 లో ఖరీఫ్‌గా పెట్టుకున్న 73,000 టన్నులలో 60 శాతానికి పైగా అధిక దిగుబడినిచ్చే గోధుమ విత్తనాలు ఉత్పత్తిచేయబడతాయని, మిగిలిన 50 శాతం మెట్ట ప్రాంతాలలో పండించే వరి, హైబ్రిడ్ జోవార్, హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు ఉత్పత్తి చేయబడతాయని ఆయన చెప్పారు.

నాలుగురోజులపాటు జరిగిన కార్పొరేషన్ ప్రాంతీయమేనేజర్ల సమావేశంలో ఎన్నో ధాన్యాల విత్తనాలను 1337 టన్నులు, నూనె విత్తనాలు 392 టన్నులు, కూరగాయల విత్తనాలు 2043 టన్నులు ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది.

ఖమ్మంజిల్లాపరిషత్ ఇంటర్వ్యూలతంతు

ఉద్యోగార్థుల అగచాట్లు; త్రొక్కిసలాట: లాఠీచార్జి

ఖమ్మం, ఆగస్టు 31

ఖమ్మంజిల్లా పరిషత్తు ప్రకటించిన మొత్తం 225 ఉద్యోగాలకు యింటర్వ్యూ నిమిత్తం దాదాపు 6 వేల మంది రెండు రోజులకు ఐదుగురు వారాలు రోజులపాటు వడిగాపులు గాచి నానా యాతనలు పడి లాఠీదెబ్బలతో తిరిగి వెళ్లిపోయిన హృదయ విదారక ఘటన ఒకటి తెలియవచ్చింది.

ఆగస్టు 15 తేదీ దరఖాస్తులు పెట్టటానికి చివరి తేదీ అని, యింటర్వ్యూలు ఆగస్టు 26, 27, తేదీలలో జరుగుతాయని ప్రకటించి నాల్గురోజులు జరిపారు. ప్రతి దరఖాస్తుతోపాటు రు. 5 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ జతపరచాలని చెప్పబడింది. ఈ విధంగా షెడ్యూల్డు కులాలు, తరగతులవారికి మినహాయింపుపోగా, పరిషత్తుకు రు.20 వేల దాకా ఆదాయం వచ్చినట్టుతెలిసింది.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి వచ్చిన అభ్యర్థులలో కొందరు రెండు మూడు పోస్టులకు కూడా దరఖాస్తు చేశారు.

రికమండేషన్ తంతు

ఈ ఉద్యోగాలకు కాంగ్రెస్‌లోని రెండు వర్గాల తరపున హైదరాబాద్‌లోవున్న అగ్రనాయకుల నుంచి మొదలుకొని గ్రామాలలో పైరవీలు చేసుకోవడోటా నాయకుడిదాకా వందలాది మందికి రికమండేషన్లు చేశారు. కొంత మంది విద్యార్థులు అభాగ్యులు ఉద్యోగం వస్తుందనే నమ్మకంతో తమ ఇండ్లలోవున్న చెంబూ తప్పెలాలు వహరం అమ్ముకొని వారి బస్సుఖర్చుతో ఉద్యోగం ఇప్పిస్తానని ఆశపెట్టిన నాయకుడి ఇళ్ళకు కూడా భరించారు.

6 లక్షలు ఖర్చయినట్టు అంచనా

ఇంటర్వ్యూ సందర్భంలో ఆగస్టు 26 నుంచి 29 వరకు ఖమ్మంలోవున్న లాడ్జింగులు ఖాళీలేవు. మరుసటి మండాలు కూడా దొరక్క ఒక్క దుప్పటికి రు. 1.50 ఛార్జీ వరకు పెట్టినట్లుగా కొంతమంది చెప్పారు. తెల్లవారితే కాఫీహోటళ్లలో క్యూపెట్టడం అనుదినం జరిగింది. రికమండేషన్ చేయటకు రాబడిన వారి నాయకులకు లాడ్జింగులో ఐసలు ఏర్పాటుచేసి ఇబ్బర్ల పెంట, రైలుస్టేషనులోను, వరండాలలోనూ

మిగతా 2 వ పేజీలో



ప్రొద్దుటూరులో సబ్సిడీల అమ్మకం

కంట్రోలు రేటుకు

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 1

స్థానిక అనంతపద్మనాభ అండ్ సన్స్ అనే హోల్‌సేల్ షాపు యజమాని లైసెన్సుగల సబ్సిడీలను ఎద్దులబండిపై రిటైల్ షాపులవారికి పంపిణీ చేస్తుండగా స్థానిక ప్రజలు పట్టుకొని కంట్రోలు రేటుకు అమ్మాలని డిమాండ్ చేశారు.

దీనితో రెచ్చిపోయిన షాపు యజమాని ప్రజలను కర్రతో కొట్టేందుకు ప్రయత్నించాడు ఇంతలో అదేదారిన వెళుతున్న హోంగార్డులు ఏవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బాలయ్య జిల్లా విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీ వీరారెడ్డి వగైరాలు గమనించి షాపు యజమానిని అదుపులోకి తెచ్చారు.

షాపు యజమాని ఫోన్ చేయటంతో అక్కడకు వచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టరు, ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసులు ఎదురు జరిగిందీ తెలుసుకొని షాపు యజమానిని మందలించి సబ్సిడీలను కంట్రోలు రేటుకు అమ్మించారు. ఎక్కడనగర షాపులలోని సబ్సిడీలనుకూడా కంట్రోలు రేటుకు అమ్మించారు.

తగిన సమయంలో జోక్యం చేసుకొని సబ్సిడీలను కంట్రోలు రేటుకు అమ్మించినందుకుగాను అక్కడ చేరిన ప్రజలు కమ్యూనిస్టు కార్యకర్తలను అభినందించారు.

గత నెల 30 వ తేదీన విద్యార్థి సమాఖ్య కార్యకర్త శ్రీ యస్. యం. ఇస్మాయిల్ నాయకత్వాన విద్యార్థులు గంగమ్మ గుడి వీధిలో ఒక షాపులో అక్రమంగా విక్రయించిన సబ్సిడీలను వెలికితీసి కంట్రోలు రేటుకు అమ్మించారు.

ఈ సందర్భంగా అక్కడ చేరిన ప్రజలు ఇతర షాపులవద్దకు కూడా వెళ్ళి ఆ షాపులలోని సబ్సిడీలను కంట్రోలు రేటుకు అమ్మించారు.

860 బస్తాల పప్పు ధాన్యాల వెలికితీత

రాజమండ్రిలో

రాజమండ్రి, సెప్టెంబరు 1

కమ్యూనిస్టు పార్టీ తదితర ప్రజా సంఘాల కార్యకర్తలు నిన్న రాజమండ్రి

(మిగతా 3వ పేజీలో)

కమ్యూనిస్ట్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యాన కిరోసిన్ అమ్మకం

కంకిపాడులో

కంకిపాడు, సెప్టెంబరు 1

కంకిపాడులో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యాన నేడు 2 వేల లీటర్ల కిరసనాయిల్‌ను, 500 సబ్సిడీలను కంట్రోలు ధరలకు అమ్మించారు.

ఈ కార్యక్రమానికి కంకిపాడు గ్రామ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బి. వి. ప్రసాదరావు, సహాయ కార్యదర్శి శ్రీ వి. గోపాలరావు, కాంగ్రెస్‌పార్టీ తరపున శ్రీయుతులు అడపా బ్రహ్మయ్య, యం. ప్రకాశరావు, వి. రంగారావులు నాయకత్వం వహించారు.

సబ్సిడీల అమ్మకం కార్యక్రమం రేపు కూడా కొనసాగుతుంది.

టి.ఎ.సి.టి.

ఖాతాదారులకు, డీలర్లకు

ముఖ్య ప్రకటన

మాన్యులు,

మావద్ద ప్రస్తుతము స్టాకు పరిమితముగా వుండుటవలన ది. 31-8-74 వరకు మాకుచేరియున్న ఆర్డరులఆధారలను స్టాకు పొజిషను ననుసరించి వీలున్నంతవరకు కన్‌ఫరము చేసియున్నాము.

ది. 1-9-74 వ తేదీనుండి మేము ఆర్డర్లు బుక్ చేయుట నిలుపుదల చేసియున్నాము. కావున యీ తేదీనుండి మాకుచేసు ఆర్డర్లు కన్‌ఫరము చేయలేము. సెప్టెంబరు నెలకు అమ్మకముల విషయము తదుపరి తెలియపర్చగలము. మా ఖాతాదార్లు, అగ్రిమెంటు హోల్డర్లు యీ విషయమును గమనించగోరుచున్నాము.

ఇట్లు,

పాలకొల్లు, 1-9-1974.

ది అసోసియేటెడ్ కాటన్ టేపుయిండస్ట్రీస్ మార్కెటింగ్ కంపెనీ, పాలకొల్లు.

విశాలాంధ్ర

1974 సెప్టెంబరు 2 సోమవారం

కర్నాటక మడత పేచీ

కృష్ణా నదీజలాల వినియోగంపై ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలమధ్య గత పాతికేండ్లుగా ఏర్పడిన వివాదంవల్ల యిప్పటికే ఈ మూడు రాష్ట్రాలకు మొత్తంగా జాతి ప్రయోజనాలకు ఎంతో నష్టం జరిగింది. 1951 లో కుదుర్చుకున్న ఒప్పందం, తర్వాత 1963 లో అప్పటి, కేంద్ర మంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం అవార్డుద్వారా ఈ వివాద పరిష్కారానికి జరిగిన ప్రయత్నాలు మహారాష్ట్ర, మైసూర్ (ప్రస్తుతంకర్నాటక) రాష్ట్రాలు అవలంబించిన హేతు విరుద్ధమైన వైఖరివల్ల విఫలమైనవి. పరస్పరం నష్టబాట్లు, ఒప్పందాలద్వారా పరిష్కారం అసాధ్యం అయినప్పుడు యిక మిగిలిన అంతిమ ప్రత్యామ్నాయంగా ఈ వివాదాన్ని 1969 లో అంతర్రాష్ట్రీయ నదీజలవివాదాల చట్టంక్రింద ట్రిబ్యునల్ తీర్పుకి నివేదించడం జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ బచావత్ అధ్యక్షతన నియమించబడిన ట్రిబ్యునల్ తీర్పు గత సంవత్సరం డిసెంబరులో ప్రకటించ బడింది. చట్టం మేరకు ఈ తీర్పుపైన పీంకోరుతోసహా మరెక్కడా అప్పీలు లేదు. వివరణలు కోరేందుకని పీలుకలిగింపబడిన మూడు నెలల కాలపరిమితి దాటిన తర్వాత అది గెజెట్ లో ప్రచురితమయి అమలులోకి వస్తుంది.

వివాదం ట్రిబ్యునల్‌కి నివేదింప బడిన మొదట్లోనే ఈ విషయం కర్నాటకతోసహా దానితో ప్రమేయంకల రాష్ట్రాలకు తెలియనిదికాదు. ట్రిబ్యునల్ నిష్పక్షపాత వైఖరిని గర్హిస్తూ తాగా మడత పేచీలు పెడుతున్న కర్నాటక తన ఈ అభిప్రాయాన్ని-అసలది వుంటే - విచారణ జరిగిన మూండ్ల కాలంలోగా, తీర్పువెలువడిన ఈ ఎనిమిది నెలల వ్యవధిలోగాని గోప్యంగా వుంచుకోవడం గమనార్హం. తీర్పు వెలువడిన వెంటనే కర్నాటక రాష్ట్ర సిండికేట్ నాయకులు తమ రాష్ట్రానికి పెద్ద అన్యాయం జరిగిందని రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. ఈ పోటీలో తామెక్కడ వెనకబడి పోతామో అని యిప్పుడు దేవరాజ్ ఉర్స్‌గారు యింకా తీవ్రమైన ప్రకటనలతో రంగంలోకి దిగారు. ట్రిబ్యునల్ కార్యక్రమాల నుండి తమ రాష్ట్ర ప్రతినిధిగావున్న అడ్వొకేట్ జనరల్‌ను ఉపసంహరించుకోడం రాష్ట్ర శాసనసభలో ఈ అంశంపై ఉద్రిక్త పరిస్థితి సాధ్యమైనంత తారాస్థాయికి చేరుకొనేట్లు నాటకీయంగా వ్యవహారాలను రూపొందించారు.

ట్రిబ్యునల్ తీర్పుపై కేంద్రం, ఆ వివాదంతో సంబంధం వున్న రాష్ట్రాలు కొన్ని వివరణలు కోరినందున వాటిపై ట్రిబ్యునల్ విచారణకు ప్రారంభించింది. మహారాష్ట్ర తన వాదం వినిపించింది. కర్నాటకకూడ తొమ్మిదిరోజులపాటు సుదీర్ఘంగా సావకాశంగా తనవైఖరి తెలియచేసింది. ఆంధ్రప్రదేశ్ తన వాదాన్ని వినిపించవలసివుంది. ఈ దశలో కర్నాటక పై చర్య తీసుకొంది. ట్రిబ్యునల్ విచారణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డా॥ కె. యల్. రావు ఇరిగేషన్ శాఖనిర్వహించడ, కేవలం యాదృచ్ఛికమే. కాగా 1951 ఒప్పందం, 1963 అవార్డుల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారెవరూ జలాశయాలు నిర్మాణం వహించని ఆరోజుల్లో ఉర్స్‌గారి పూర్వ ముఖ్యమంత్రులేమైనా యిప్పటికన్నా హేతుబద్ధంగా వ్యవహరించారాలన్నది పరిశీలనార్హం. ఇదంతా చూస్తోంటే ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోయిన తమ గొంతెమ్మ కోర్కెలు సాధించుకోవడం అసాధ్యం అని తెలిసి యిప్పుడు అందుకు ఏదో ఒక నాకు కర్నాటక వెదుకుతున్నట్లు కనబడుతోంది.

వాస్తవానికి కృష్ణాజలాల్లో ఆంధ్రప్రదేశ్ వాటా 1951 1963 ఏర్పాట్లమేరకు కేటాయించబడిన శాతంకన్నా యిప్పుడు బచావత్ ట్రిబ్యునల్ తీర్పుతో తగ్గింది. అదే సమయంలో మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు పెరిగింది. ఆ పెరుగుదల తాము శంకించినమేరకు వుందా, లేదా అన్నది ప్రస్తుతాంశం కాదు. అలాగే యిప్పటికే యీ నదీజలాలను వ్యవసాయోపయోగంలోకి తెచ్చిన మేరకుగాని, భావిలో ఆంధ్రప్రదేశ్ అవసరాలకుగాని యిప్పుడు కేటాయించిన 800 టి. యం. సి.లనీరు సరిపోదనేదికూడా అంతే వాస్తవం. అయినా ఎప్పటికప్పుడు అపరిష్కృతంగా ఏవాదాలతో రావణాసురుడి కాష్ఠంలా రాజుకుంటూవుండే అవిశ్చిత పరిస్థితివల్ల కలిగినష్టం, కర్కశబోయేనష్టం పరిగణనలోకి తీసుకొన్నందువల్లనే ఈ అంతర్రాష్ట్రీయ సమస్యపై నిగ్రహంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రజలు వ్యవహరిస్తున్నారు. అంతమాత్రాన నోరున్నవాడిదే రాజ్యం అన్నట్లు పొరుగురాష్ట్రాలు వ్యవహరించడం వారికే గాదు, ఆంధ్రప్రదేశ్‌కే గాదు, దేశ ప్రయోజనాలకే విఘాతం.

ఈ వివాదం యిప్పటికి రెండు దశాబ్దాలకుపైగా కొనసాగింది. తిరిగి 2000 సంవత్సరంలో బచావత్ ట్రిబ్యునల్ తీర్పును పునస్సమీక్షించుకొని అప్పటికి కృష్ణాజలాలు లభ్యమయే పరిస్థితిసృష్ట్యా ఆయారాష్ట్రాలు తమతమ కోర్కెలను అంగీకరించమని ఆనాటికి అనుభవంలోవున్న ఎవరి హక్కులకీ నష్టకలగనివిధంగా యీ తీర్పును సవరించవలసిందిగా అర్థించవచ్చు. కాని ఏదోఒక సాకుతో వివాదం యిలాగే కొనసాగడానికే దారితీసే పరిస్థితులను ఎవరు సృష్టించినా అది మొత్తం అందరికీ హానికరమన్న అంశాన్ని గుర్తించి అవసరమైన వివరణలుపొంది కేటాయింపబడిన వాటాజలాలను గరిష్ఠంగా వినియోగానికి తెచ్చుకొనే పథకాలను రూపొందించి అమలు జరపడం అందరి తక్షణ కర్తవ్యం.

చిత్తూరు జిల్లారు. కోటి సహాయం

జిల్లా కలెక్టరు ప్రకటన

తిరుపతి, ఆగస్టు 28

చిత్తూరుజిల్లాలో సంభవించిన సహాయక కార్యక్రమాలకు, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటిరూపాయలు అందించిన సందర్భంగా మన్నట్లు జిల్లాకలెక్టరు శ్రీ యస్. జవ్. రాణాగారు ఇటీవల పత్రికలవారికి తెలిపినట్లు వార్తలు. జిల్లాలో చిన్నతరహా నీటి వనరుల నిర్మాణము, గ్రామీణ విద్యుదీకరణ, చిన్న తరహా పరిశ్రమలను రానున్న 5 సంవత్సరాలలో యీ జిల్లాకు రు. 16 కోట్లు అందించ అవకాశమున్నట్లు ఆయన అన్నారు. పై త్రివిధ పథకాలకు అందవలసిన తగినంతగా వున్నట్లు ఆయన వివరించారు.

ప్రస్తుతం జిల్లాలో 476 చౌకధాన్యపు అంగాళ్ళు నిర్వహిస్తున్నట్లు, వీటికిగాను యీ జిల్లాకు నెల 1 కి 800 టన్నుల నియ్యం సరఫరా అవుతున్నట్లు ఆయన అన్నారు. శ్రీ వెంకటేశ్వర సహకార చక్కెర ఫ్యాక్టరీ నిర్మాణ విషయం ప్రస్తావించి దీనికి కేంద్రం కొంత పబ్‌సిడీ యివ్వవలసిన అవసరం వున్నట్లు తాము సూచించామని తెలియజేశారు. దేశంలో వచ్చే 5 ఎండలో 15 వెక్కెర ఫ్యాక్టరీలు నిర్మించబడనున్నవని, వీటి నిర్మాణ వ్యవహారాన్నంతా పర్యవేక్షించేందుకై నియమించబడిన ప్రత్యేక సంస్థ యొక్క పనివల్లనే ఎదురు చూస్తున్నట్లు ఆయన అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణము ప్రారంభమయ్యేవరకు ఉత్పత్తి తగ్గి దెబ్బతింటున్నప్పటికి ఉత్పత్తి పూర్తయి పోయి ప్రయోజనమున్నదని కొంటి త్వరగా పని ప్రారంభం కావలసి యున్నదని శ్రీ రాణాజి వివరించారు.

కాకినాడ షాప్ ఎంప్లాయీస్ మహాసభ

కాకినాడ, ఆగస్టు 28

షాప్ ఎంప్లాయీస్‌కు కనీస వేతనచట్టం లాంటి లేదు శాసనాలు అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతూ జూలై 28 న యిక్కడ జరిగిన కాకినాడ షాపుల ఎంప్లాయీస్ యూనియన్ మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ సభ శ్రీ కొప్పర్తి వీరభద్రరావు అధ్యక్షతన జరిగింది. ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లాకమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ అల్లూరి వెంకటరామరాజు, తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ కె. గోపాలస్వామి, పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రామాయణం సత్యనారాయణ, కాకినాడ వ్యాపారుల ఎంప్లాయీస్ యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ శేషులు పాల్గొన్నారు.

ఈ యూనియన్‌కు అధ్యక్షులుగా శ్రీ కొప్పర్తి వీరభద్రరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ పిచ్చిక భైరవమూర్తి, కార్యదర్శిగా శ్రీ ధీరక సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శిగా శ్రీ మహమ్మద్ గౌస్, కోశాధికారిగా శ్రీ పాలకుర్తి రామచంద్రరావు కార్యవర్గానికి మరో 15 మంది ఎన్నికయ్యారు.

తణుకు పట్టణ టేడ్ యూనియన్ కౌన్సిల్ ఏర్పాటు

తణుకు, ఆగస్టు 28

ఈనెల 15 న తణుకు పట్టణంలో ఏకీకృత ట్రేడ్ యూనియను, ఉద్యోగ సంఘాలు చెందిన 10 మంది ప్రతినిధులు సమావేశమై పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసుకున్నారు.

ఈ సమావేశం అక్కమాంబ యూనియన్ ఆఫీసులో జరిగింది.

సమావేశంలో శ్రీయుతులు మారెళ్ళ నరసింహారావు, వీరమాజు, రెడ్డిదారి, వెంకటస్వామి ప్రభృతులు ప్రసంగించారు.

దాదాపు 15 సంఘాల ప్రాతినిధ్యం గల ఈ కౌన్సిల్‌కు అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ కె. భీమాజి, ఆర్. వేణుగోపాల్‌లు ఎన్నికయ్యారు.

అక్కమాంబ వర్కర్స్ యూనియన్ సమావేశం

తణుకు అక్కమాంబ వర్కర్స్ యూనియన్, యన్. యస్. మిల్ వర్కర్సు యూనియన్‌ల వార్షిక సమావేశం యూనియన్ ఆఫీసులో శ్రీ మారెళ్ళ నరసింహారావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ యం. వి. యన్. కవర్తి సభను ప్రారంభించాడు.

అక్కమాంబ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ జానపటి ప్రకాశంలు, యన్. యస్. మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీ బి. రామకృష్ణరావు, బి. సత్యనారాయణలు తిరిగిఎన్నుకోబడినారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం

తణుకు బిల్డింగు వర్కర్స్ యూనియన్ వార్షిక సమావేశం ఈనెల 18న జరిగింది.

అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీ పున్నం రాయుడు శ్రీ అల్లి సన్యాసిరావులు తిరిగి ఎన్నుకొబడ్డారు.

చిత్తాడ అప్పారావు మృతి

తాడేపల్లిగూడెం, ఆగస్టు 28

తూర్పుగోదావరిజిల్లా యర్రనపాడు గ్రామంలో రంగస్థల నటుడు చిత్తాడఅప్పారావు జులై 31 న మరణించారు.

విస్తరిస్తున్న దొంగనిల్వాల వెలికితీత ఉద్యమం

పంజాబ్ లో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

పంజాబులో దొంగ నిల్వల వెలికితీత ఉద్యమం చిన్న పట్టణాలకు, గ్రామాలకు వ్యాపిస్తున్నది.

అమృతసర్ జిల్లా అజ్నాలా తాలూకాలో నదులోయల్లో కమ్యూనిస్టుకార్యకర్తలు దాదాపు 500 బస్తాల ఎరువును వెలికితీసి కంట్రోలు రేటుకు అమ్మించారు.

అజ్నాలో వంద బస్తాలను కనుగొనగా, అందులో 70 బస్తాలను పేద రైతులకు అమ్మడం జరిగింది.

ఇంతలో పోలీసులు జోక్యం చేసుకొని మిగతా 31 బస్తాలను పోలీసుస్టేషన్‌కు తీసుకొని వెళ్ళారు.

దొరవాన్‌లో 180 ఎరువు బస్తాల దొంగనిల్వలను పట్టుకొని రైతులకు అమ్మించారు.

పరిదోట్‌లో వేయి పట్టాలను పేదలకి తీసివేసి కమ్యూనిస్టు కార్యకర్తలద్వారా అవి పంపిణీ చేయబడ్డాయి.

విద్యార్థుల సమ్మె

కుందేపుర, ఆగస్టు 31

విద్యార్థి ఫెడరేషన్ పిలుపు మేరకు పంజాబ్‌లోని 20 కళాశాలలో, కుందేపుర విద్యాలయానికి చెందిన విద్యార్థులు శుక్రవారం సమ్మె చేశారు.

విద్యార్థులకు హాస్టళ్ళ వసతి సౌకర్యాలు కల్గించాలని, సబ్సిడీ రేట్లపై నోటు పుస్తకాలు, పాఠ్య గ్రంథాలు సరఫరా చేయాలని, విద్యా విధానాన్ని ప్రజాతంత్రీకరణ చేయాలని, విద్యా సంస్థల యాజమాన్యాలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్గించాలని, విద్యార్థులపై కేసులను ఉపసంహరించాలని తదితర డిమాండ్లతో జరిపిన ఈ సమ్మె పూర్తిగా విజయవంతమైంది.

కుందేపురలో విద్యార్థి సమితి వ్యతిరేకించినప్పటికి సమ్మె పూర్తిగా విజయవంతమైంది. విద్యార్థులు పెద్ద ప్రదర్శన, బహిరంగసభ జరిపారు. ప్రదర్శనను కూడా విఘ్నం చేయటానికి విద్యార్థి సమితి వారు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

అనపురంలో ప్రదర్శన

వరంగల్, సెప్టెంబరు 1

వరంగల్ జిల్లా అనపురంలో మొన్న బ్లాక్ కమ్యూనిస్టుసమితి ఆధ్వర్యాన అదికధరలకు వ్యతిరేకంగా 300 మందితో ప్రదర్శన జరిగింది.

ప్రదర్శన అనంతరం శ్రీ యస్. మోహనరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ అబ్రహాం, శ్రీ ఎం రాజేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

కాకినాడలో

కమ్యూనిస్టుపార్టీ, కార్మికసంఘాల ఆధ్వర్యాన కాకినాడలో నిన్న అధికధరల వ్యతిరేక ప్రదర్శన జరిగింది.

ప్రదర్శన అనంతరం ప్రదర్శకుల తరపున శ్రీయుతులు అల్లూరి వెంకటరామరాజు, రామాయణం సత్యనారాయణ, బి. నారాయణ మూర్తి, కొప్పర్తి వీరభద్రరావు, ఎ. నరసింహస్వామి, యం. వి. రమణమ్మ, వై. కామేశ్వరిలు అర్. డి. ఓ. మహబూబుకొని మెమోరాండం సమర్పించారు.

ఒంగోలులో

ఒంగోలు, సెప్టెంబర్ 1

పట్టణ బ్యాంకి ఉద్యోగుల సమన్వయ కమిటి నాయకత్వాన ఆగస్టు 30 న ఒంగోలులో 150 మంది బ్యాంకి ఉద్యోగులు వేతన స్తంభన ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా ప్రదర్శన జరిపారు.

ప్రజా వ్యతిరేక ఆర్డినెన్సులను రద్దు చేయాలని, అన్ని బ్యాంకులను జాతీయం చేయాలని, అక్రమ విద్యుదార్జనను శిక్షించాలని, ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

అనంతరం సాయంత్రం 5 గంటలకు జరిగిన బహిరంగ సభలో శ్రీ యాతులు కె. సుబ్బారావు (బ్యాంకి ఉద్యోగుల నాయకులు), కె. సుబ్రహ్మణ్యం (ఇన్సూరెన్స్ ఉద్యోగుల నాయకులు), పి. శ్రీనివాసులు (ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) ప్రభృతులు ప్రసంగించారు.

పట్టణ బ్యాంకి ఉద్యోగుల సమన్వయ కమిటీ అధ్యక్షులు శ్రీ ఆనంద్ సభకు అధ్యక్షత వహించారు. (సి. వి.)

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 1

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల అపోసియేషన్ పిలుపు మేరకు స్థానిక బ్యాంకు ఉద్యోగులు వేతన స్తంభనకు నిరసనగా ప్రదర్శన జరిపారు.

14 బస్తాల బియ్యం పట్టివేత

బూర్గుంపాడులో

బూర్గుంపాడు, సెప్టెంబర్ 1

ఖమ్మంజిల్లా బూర్గుంపాడ్‌నుంచి దొంగతనంగా తరలింపబడుతున్న 14 బస్తాల బియ్యాన్ని నిన్న స్థానిక ప్రజలు పట్టుకొని తాశీల్దారుకు అప్పగించగా ఆయన పట్టించుకోలేదు.

పెందనే ఈ బియ్యాన్ని ప్రజలు పోలీసులకు అప్పగించారు.

ఇక్కడి నుండి పంపబడిన బస్తాల బియ్యం ఎవరివి, లాంచీల ద్వారా దొంగతనంగా తరలిస్తున్న, అధికారులు పట్టించుకోకుండా బ్లాక్ మార్కెట్ దారులకు తోడ్పడుతున్నట్లు ప్రజలు చెప్తున్నారు.

డిగ్రీ కాలేజీకై డిమాండ్

మామకోట, ఆగస్టు 8

మామకోటలో డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని మామకోట తాలూకా యువజన, విద్యార్థి సమాఖ్య మహాసభ డిమాండ్ చేసింది.

కాలేజీ హాస్టలును ఏర్పాటు చేయాలని, వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది.

శ్రీ చుండి రాజేశ్వరరావును అధ్యక్షులుగా తెలపి అభినందిస్తూ తీర్మానించింది.

వరంగల్ జిల్లా మామకోట తాలూకా యువజన సమాఖ్య ద్వితీయ మహాసభ. విద్యార్థి ఫెడరేషన్ ఎత్తు మహాసభ మామకోటలో జరిగింది. శ్రీ యు. కె. శ్రీ యు. యు. జి. వెంకటేశ్వరరావు, టి. నర్సయ్య అధ్యక్షతన జరిగినది. మహాసభ ప్రారంభములో శ్రీ జి. సత్యపాల్‌రెడ్డి యువజన పతాకాన్ని ఆవిష్కరించారు.

మహాసభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తిరుపతి సత్యనారాయణరావు, తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ యం. వెంకటయ్య, జిల్లా యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సత్యపాల్‌రెడ్డి, జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టి. వెంకట్రాములు, జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యం. వి. హనుమంతు ప్రసంగించారు.

శ్రీ పడుపాటి మల్లారెడ్డి ప్రవేశపెట్టిన కార్యక్రమాలను సవరించి ఆమోదించగా తర్వాత తాలూకా యువజన సమాఖ్యకు 31 మందితో కౌన్సిల్, 11 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ జి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. కొండల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. మల్లారెడ్డి, సహాయ కార్యదర్శిగా కె. సీతారాములు, కోశాధికారిగా హంసారెడ్డి ఎన్నికైనారు.

విద్యార్థి ఫెడరేషన్

తాలూకా విద్యార్థి ఫెడరేషన్‌కు శ్రీ బోనయ్య అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. సీతారామారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. దామోదర్, సహాయ కార్యదర్శిగా శ్రీ జె. రాజేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ బి. రామారావులు ఎన్నికయ్యారు.

మహాసభ ప్రారంభంలో మద్దూరి చంద్రశేఖరరావు, నారేపల్లి కోశాధికారి, కె. వరప్రసాదరావు మృతిపట్ల సంతాపం ప్రకటించింది.

కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వడ్డీరేటు పెంపు

విజయనగరంలో

విజయనగరం, ఆగస్టు 28

రిజర్వు బ్యాంకు ఆదేశంమేరకు వడ్డీరేట్లు పెంచడానికి విజయనగరం కోఆపరేటివ్ బ్యాంకుసర్వసభ్య సమావేశం ఆగస్టు 28 న అధ్యక్షులు శ్రీ వి. అప్పలస్వామినాయుడు అధ్యక్షతన జరిగింది.

ఉపాధ్యక్షులు శ్రీ ఎ. ప్రకాశరావు ప్రస్తుతం పాలకవర్గం ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. తన్నినవరి పరిస్థితులలో దేశవ్యాపకంగా వడ్డీరేట్లు పెరుగుతున్నందున వాణిజ్యబ్యాంకులతో కోఆపరేటివ్ బ్యాంకులు పోటీని ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. అనంతరం కొంత చర్చ జరిగిన తరువాత అదనంగా పెంచిన వడ్డీరేట్లు ఆమోదించారు.

"బైలాస్"ను తెలుగులో కూర్చుంటానని తీర్మానం ఆమోదించడమైనది. (వి. వి.)

గుత్తి పట్టణ యువజన కార్యాలయంకు ప్రారంభోత్సవం

గుత్తి, ఆగస్టు 28

గుత్తి పట్టణ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సమస్త జాతీయ సమితి సభ్యులు శ్రీ జెడ్. వీరారెడ్డి యిటీవల ప్రారంభోత్సవం జరిపారు. ఈ సమావేశానికి శ్రీ శరత్ భూషన్ అధ్యక్షత వహించారు. శ్రీ వీరారెడ్డి యువజన సమాఖ్య ఆశయాలను వివరిస్తూ సమాజాన్ని సంస్కరించటానికి యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చాడు.

అనంతరం శ్రీ కె. వి. సురేష్ ప్రసంగిస్తూ మితవాదశక్తుల ఎత్తులను చిత్తు చేయ చేయడానికి యువకులు సర్వాంగీకరణం కట్టాలన్నారు. శ్రీ ఇబ్రహీం (పట్టణపార్టీ కార్యదర్శి) సమావేశంలో సందేశం యిచ్చారు. రైల్వే కార్మిక నాయకులు, శ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని విధాలా యువజన సమాఖ్యకు తోడ్పడగలమని అన్నారు.

సభలు - సమావేశాలు

ఇల్లెందు పట్టణ బ్రాంచి సమావేశం

ఇల్లెందు బ్రాంచి ప్రజా నాట్యమండలి సమావేశం సెప్టెంబరు 20వ తేదీన ఇల్లెందులో జరుగుతుంది.

ఇల్లెందు పట్టణ బ్రాంచి సహాయ సభ

సెప్టెంబరు 22వ తేదీన ఇల్లెందులో జరుగుతుంది.

ఖమ్మంజిల్లా పరిషత్ తతంగం

(1 వ పేజీ తరువాయి)

కాలం గడిపిన అధికారులు ఎందరో కనిపించారు. వారి వాస్తవాలు, అర్హులు గాని లెక్కచేస్తే అక్షరాలపై గానే వుండుండిన పరిశీలనలు అంతగా పేర్కొన్నారు. ప్రత్యక్షంగా కనిపించే అప్పు అంతగా ఇవి అదిగాక పరోక్షంగా అందాల రూపంలో వేలాది రూపాయలు పున్నట్లుగా అనుమానిస్తున్నారు. ఒక్క పోస్టు లిస్తానని చేయి దూరాడుతుంటే 15 వందలదాకా రేటు పెరిగిపోయిందని ఖమ్మం జిల్లాలో పుకార్లు వ్యాపించాయి.

నినాదాలు - పెడబొబ్బలు - లాఠీ ఛార్జి

28, 29 తేదీలలో ఇంటర్వ్యూలు జరుగుతుండగా ముందుగా ప్రకటించిన ప్రకారంగా రెండురోజులకు పరిపోను మాత్రమే అర్హులు తెచ్చుకున్న అభ్యర్థులు తాలూకాలో ఇంటర్వ్యూకి తెచ్చుకున్న బస్తాలు పోగా అయిన వేలాది నిరుద్యోగులు ఓర్పు నశించి "రద్దు చేయండి", "అందరూ పరీక్షకు పిలవండి", "వ్యాయామ ఉపాధ్యాయులు" అనే నినాదాలు చేశారు.

ఈ సందర్భంలో జరిగిన తొక్కిసలాటలో కొందరు పోలీసు లాఠీదెబ్బలకు కూడా గురికావలసి వచ్చింది. ఒక సందర్భంలో జిల్లాపరిషత్ చైర్మన్ జరుపుతున్న పని మాకు వేలాదిగా రద్దుచేసి తెలుస్తూ వచ్చినవని, ముఖ్యమంత్రినుండి కూడా అలాంటి రికమండేషన్లు వస్తున్నవి. అయినప్పటికీ తాము న్యాయంగానే జరుపుతున్నామని చెప్పినప్పటికి అసలు మాటలు పైన విశ్వాసంలేని నిరుద్యోగులు అయిన్ను గేలిచేసి వెనక్కు పంపారు.

లోగడే భర్తీ అయిన ఉద్యోగాలు

జిల్లా పరిషత్తులో ఇన్ని పోస్టులు భర్తీ చేయాల్సినవి వున్నవని ప్రకటించినప్పటికి వీటిలో చాలా భాగం ఇప్పటికే నియమించి పని చేస్తున్నవారు వుండగా మిగతా కొన్నింటిని పలుకుబడిగలిగిన నాయకులు పంచుకున్నారు. లోపల కుర్చీలు ఇలా జరిగిపోగా ఇయిన నాడుకంగా మాత్రమే ఇంటర్వ్యూ తతంగం జరిగింపని అందరికీ వెల్లడై పోయింది. చివరకు వెళ్ళేటప్పుడు కొందరు అభ్యర్థులు బోర్డు బయట అనేక తమవద్దగల ఇష్టాలు, సూచనలేనులు అమ్ముకొని వెళ్ళారు.

నీతారామపురంలో

ఇదే సందర్భంగా సీతారామపురంలో మొన్న రాత్రి బహిరంగసభ జరిగింది. శ్రీ కాట్రగడ్డ వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకట నారాయణ సెప్టెంబర్ 2,4, తేదీలలో తాలూకా ఆఫీసు మెట్లపై కార్యక్రమాలకు పదునుగా శ్రీ దాసరి నాగభూషణరావు, కానమండలిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. ఎ. కృష్ణారావులు నాయకత్వం వహిస్తారని ప్రకటించారు.

దీనిని అడ్డుపడం చేయవలసిందిగా పట్టణ కమ్యూనిస్టు కార్యవర్గ సభ్యులు శ్రీ అంకా గోవిందరాజులు విజ్ఞప్తి చేశారు.

గత వారం రోజులుగా పాగిన ఉద్యమం సెప్టెంబర్ నెలాఖరు వరకు పాగే ప్రత్యక్ష కార్యాచరణకు నాంది అని, ఈ ఉద్యమంవల్ల పట్టణంలో ప్రజల అవసరాలకు మించి ఆహార పదార్థాలు నిల్వలు ఉన్నాయనే వాస్తవం బయట పడిందని శ్రీ దాసరి నాగభూషణరావు తమ ప్రసంగంలో అన్నారు.

మంగళగిరిలో ఓపన్ ఎయిర్ థియేటర్

నిర్మాణానికి ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

మంగళగిరి, సెప్టెంబర్ 1

మంగళగిరి సమితి ఆవరణలో ఓపన్ ఎయిర్ థియేటర్‌కు ఈరోజు ఉదయం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పునాదిరాయి వేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు గుంటూరు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కొనుపోగు నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. మంగళగిరి సమితి అధ్యక్షులు శ్రీ జి. గంగాధరరెడ్డి స్వాగతం పలికారు.

శ్రీ వెంగళరావు మంగళగిరి ఇక ఏ మాత్రం వెనుకబడిన ప్రాంతంగా భావించాల్సిన అవసరంలేదని అన్నారు. కృష్ణ ఒడ్డున నెలకొల్పతలపెట్టిన పైర్లప్యాక్టరికి 2 వేలంలో శంకుస్థాపన జరుగుతుందని, 4 సంవత్సరాల్లో ఉత్పత్తి ప్రారంభిస్తుందని వెల్లడించారు.

చిన కాకానివద్ద సినీ నటులు శ్రీ కృష్ణ ఏరియా స్టూడియో ఎర్పాటుకు పెట్టిన దరఖాస్తు పరిశీలనలో ఉందని చెప్పారు.

అంధీన వర్గాలకు రెండు అర్థికసంస్థలు ఏర్పాటు చేయడం జరగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రజలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయడంలో వ్యాపారస్తులు సహకరించని పక్షంలో ఆహార ధాన్యాల సంపత్తి బాధ్యతలను స్వీకరించడానికి ప్రభుత్వం వెనకాడదని శ్రీ వెంగళరావు అన్నారు.

వి. డి. ఓ. శ్రీ కె. కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

ముఖ్య మంత్రి మహిళా మండలి వారి రొట్టెవిరుపు ప్రారంభోత్సవం చేశారు. 12 మంది రిక్షా పుల్లర్లకు రిక్షాలను ఇచ్చారు.

అయనతోపాటు మంత్రివర్గ సహచరులు శ్రీయుతులు మండలి వెంకటకృష్ణారావు, రాజమల్లు, తమ్మారెడ్డి వెంకట్రావు, రాజాపాగి సూర్యనారాయణరాజు, గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ కె. శంకర్రయ్యలు, ఉన్నారు.

మార్క్సిస్టు పార్టీకి శ్రీ దాసరి విజ్ఞప్తి

దొంగ నిల్వల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనాలని

విజయవాడ, సెప్టెంబర్ 1

దొంగనిల్వలను వెలికి తీయటమను, అధికధరలను వ్యతిరేకంగాను కమ్యూనిస్టుపార్టీ నిర్వహిస్తున్న ఉద్యమంలో కలసి రావాలని మార్క్సిస్టుపార్టీ (రాష్ట్ర) కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు గత రాత్రి పత్రికారూపేణా జరిగిన బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

దొంగ నిల్వల వెలికితీత సందర్భంగా జరిగిన ఈ బహిరంగసభకు స్థానిక కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ సిద్ధిన కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. సభలో శ్రీ దాసరి నాగభూషణరావు, పట్టణ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కాట్రగడ్డ వెంకటనారాయణలు ప్రసంగించారు.

శ్రీ దాసరి ఇలా అన్నారు: "దళారుల అదుపుచేయటంలో ప్రభుత్వం చేసిన, చెప్పిన వాగ్దానాలను నూటికి మాత్రమే తుంచుతున్న ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని చెబుతున్న ప్రభుత్వం, ఆక్రమణలో గుత్త వ్యాపారులను, బ్లాక్‌మార్కెట్ దారులను అనుకూలంగా వ్యవహరిస్తోంది. పారిశ్రామికానికి అదుపు లేని దరిద్రులను ఎర్రుకుంటలంద

భారత్‌లో సిక్కింకు 'అసోసియేట్' స్థాయి

సోమవారం రాజ్యాంగ సవరణ బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 31

పార్లమెంటు ఉభయసభల్లో ప్రాతినిధ్యం కలిగి వుండేందుకు వీలుగా ఇండియన్ యూనియన్‌లో సిక్కిం "అసోసియేట్" స్థాయిని కలిగివుంటుంది.

పార్లమెంటులో సెప్టెంబరు 2 వ తేదీన ప్రవేశపెట్టే 38 వ రాజ్యాంగ సవరణబిల్లు ద్వారా సిక్కిం ప్రత్యేకస్థాయినిచ్చే 10 వ షెడ్యూలును రాజ్యాంగంలో పొందుపరుస్తారు.

సిక్కిం అసెంబ్లీ ఎన్నుకునే ఒక్కొక్క ప్రతినిధి లోక్‌సభ, రాజ్యసభలలో వుంటారు.

రాజ్యాంగంలోని మొదటి షెడ్యూలులో చేర్చిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మాదిరిగా కాకుండా వుండే 10 వ షెడ్యూలులో సిక్కిం యూనియన్‌లో భేరే నిబంధనలను పరతులను పొందుపరచటం జరుగుతుంది. సిక్కింలో భారత ప్రభుత్వ బాధ్యతలను కూడ పేర్కొనటం జరుగుతుంది.

రాజ్యాంగ సవరణకు సంబంధించిన ముసాయిదా బిల్లును పార్లమెంటు సభ్యులకు పంపిణీ చేయటం జరిగింది.

1972 భారత్-సిక్కిం శాంతినంది. 1973 త్రైపాక్షిక ఒప్పందం ప్రాంతీయతకు అనుగుణంగా, నిబంధనలు, షరతులు వుంటాయి. 1973 త్రైపాక్షిక ఒప్పందం భారత ప్రభుత్వం, సిక్కిం చోగ్యాల్, సిక్కిం రాజకీయ పార్టీల వాయకులమధ్య జరిగింది.

రెండు సభలలో సిక్కిం ప్రతినిధులకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు చేసేహక్కు మినహా మిగతా అన్ని హక్కులు కలిగివుంటారు.

భారత-సిక్కిం ఒప్పందంలో పేర్కొన్న విధంగా సిక్కిం రక్షణ, ప్రాదేశిక సమగ్రతలకు పూర్తిబాధ్యత భారతదేశం కలిగివుంటుంది. సిక్కిం విదేశ సంబంధాల నిర్వహణ బాధ్యతకూడ భారతదేశబాధ్యతగా వుంటుంది.

సిక్కింలో రైల్వేలు, విమానాశ్రయాలు, తంతి, తపాలా, టెలిఫోన్, వైర్‌లెస్ కేంద్రాల నిర్మాణం నిర్వహణ, వినియోగానికి సంబంధించి పూర్తి హక్కులు భారత ప్రభుత్వానివే వుంటాయి.

సిక్కిం ఆర్థిక, సామాజికాభివృద్ధి బాధ్యతకూడ భారత ప్రభుత్వానిదే. అక్కడి మన సాయుధబలగాల బాధ్యత కూడ భారతదేశంలోని ఉన్నత విద్యా సంస్థలలో సిక్కిం విద్యార్థులకు సౌకర్యాలు కల్పించటం. భారతదేశపౌరులతో సమానంగా సిక్కిం ప్రజలకు భారత ప్రభుత్వ సర్వీసులలో ఉద్యోగాలు కల్పించే బాధ్యత కూడ ప్రభుత్వానిదే.

భారతదేశంలోని రాజకీయ సంస్థలలో సిక్కిం ప్రజలు పార్లమెంటు ప్రాతినిధ్యమివ్వటం సౌకర్యాలు కల్పించే బాధ్యత.

భారత ప్రణాళిక అదికాక వరిదిగా సిక్కిం ప్రణాళికాభివృద్ధిని సాధారణ లేక ప్రత్యేక ఉత్తర్వు ద్వారా రాష్ట్రపతి చేర్చే అధికారాన్ని బిల్లు కల్పిస్తుంది

విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రతిపాదించే బిల్లులో రాజ్యాంగ సవరణకు వారి తీసిన పరిస్థితులను వివరించటం జరిగింది.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 31

తమ అడ్డ అంశాల కోర్కెలు పాదనకై ఆంధ్రప్రదేశ్ లోని ఎన్. జి. వో. సంఘాల తరఫున ఏర్పాటు, అహింసాయుతంగా సహా 600,000 అకుపైగా వున్న ప్రభుత్వోద్యోగులు సెప్టెంబరు 7 వ తేదీన ప్రదర్శనలు, సభలు నిర్వహిస్తారు.

సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ శ్యామ్‌సుందరరావు పై విషయం వెల్లడించారు. దశల వారీగా సమ్మెకు దిగటమను జరిగిన సభలో, పెరిగిన ధరలు కనుగుణంగా ఉద్యోగులకు వసతిగృహాలు అద్దెపెంపుదల

ఆల్ ఇండియా పాప్యులారిటీ కంటెస్టు

మొత్తం 54 గెలవగానే. ఎంట్రీ ఫీ లేదు — తప్పక మీరు బహుమతి గెలవండి!

17	16	21
24	13	14
15	20	19

మొదటి బహుమతి: ఒక రాడ్‌దూత్ మోటార్ సైకిల్ లేక ఒక టెలివిజన్ సెట్. 2వ బహుమతి: ఒక పెట్రోల్‌కార్డర్ లేక ఆటోమేటిక్ కెమెరా. 3 బహుమతి: (100) రు. 275/- విలువచేసే జపాన్ మోటర్ 3 బాంబ్ అలీపర్లు

టూర్నమెంట్ పోటీదారుకి ప్రతి కిటుంబానికి ఒక టికెట్ కాదు. ప్రమోషన్ నిర్వహించేవరకు. 15 (పదునైదు)నుండి 23 (ఇరువదిమూడు) వరకుగల అంకెలు ఒకటికంటె ఒకసారి మార్చబడేయోగంది నిలువుగా, అడ్డంగా ఎటు కూడినా మొత్తం 67 (ఎంబదిఏడు) వచ్చునట్లు పూర్తిచేయాలి. ఎంట్రీతో పాటు కాగితం వాడాలి. గెలుపొందినవారు పోస్టేజి, హ్యాండ్లింగ్, లైసెన్సు ఫీ వారి చెల్లించాలి. వరికాలము 45 పైసలు స్టాంపులు పంపండి

చివరి ముగింపు తేది 29—9—74 ఫలితాలు: 31—9—74

Director: JAPAN ENTERPRISES (VA-57)
Post Box No. 1094, DELHI-6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు,
శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటి, తిరుపతి

సప్లిమెంటరీ నోటిఫికేషన్

1974-75 సంవత్సరానికి 1974 సెప్టెంబరు నుండి పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ మరియు డిప్లొమా కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమౌతాయి.

ఈ క్రింది పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ మరియు డిప్లొమా కోర్సులకు మెడికల్ గ్రాడ్యుయేట్లనుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

(ఎ) డిగ్రీకోర్సులు (3 సంవత్సరాల కాలం)

1. యం. డి. (జనరల్ మెడిసిన్)
2. యం. డి. (పీడియాట్రిక్స్)
3. యం. డి. (ఫార్మాకాలజీ)
4. యం. డి. (బయో-కెమిస్ట్రీ)
5. యం. డి. (మైక్రో బయాలజీ)
6. యం. డి. (పాథాలజీ)
7. యం. డి. (అబ్‌స్టెట్రిక్స్ మరియు గైనెకాలజీ)
8. యం. యస్. (అనాటమీ)
9. యం. యస్. (జనరల్ సర్జరీ)
10. యం. యస్. (ఇ. యన్. టి.)
11. యం. యస్. (ఆప్తమాలజీ)

(బి) డిప్లొమా కోర్సులు (రెండు సంవత్సరాలపాటు)

12. డి. జి. ఓ
13. డి. పి. హెచ్.
14. డి. యల్. ఓ.
15. డి. ఓ.
16. డి. సి. పి.
17. డి. యం. ఆర్.
18. డి. ఎ.

నిర్ణీత దరఖాస్తు ఫారాలను కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నుండి ఒక రూపాయి స్టాంపు పెట్టి చేసి మాత్రమే లేదా కాలేజీ ఆఫీసు కౌంటరు వద్ద ఒక రూపాయి నగదు చెల్లించి స్వంత చిరునామాగల 5½ పైసల స్టాంపు అంటించిన 23 సెం మి × 10 సెం.మి. సైజు కవరును ఇచ్చి పొందవచ్చును. చెక్కులు, పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు. దరఖాస్తులు 1974 ఆగస్టు 31 తేదీ వరకు స్వీకరించబడతాయి. దరఖాస్తులు, అవసరమైన పత్రాలు ప్రిన్సిపాల్ కర్నూలు మెడికల్ కాలేజీ కర్నూలు వారికి 1974 సెప్టెంబరు 10 కన్న ముందుగానే ఆ రోజున గాని అందవలెను.

ఇంతకుముందు దరఖాస్తు చేయనివారు మరియు రాష్ట్రపతి ఉత్తర్వులోని నిబంధన ప్రకారం స్థానిక అభ్యర్థులుగా పరిగణింపబడేవారు దరఖాస్తు చేయటానికి అర్హులు. కేవ ప్రకటన నెనుపరించి యింకను ముందు దరఖాస్తుచేసిన అభ్యర్థులు తిరిగి దరఖాస్తు పెట్టనవసరంలేదు. కర్నూలు మెడికల్ కాలేజీ, కర్నూలులో అభ్యర్థియ్యే ప్రోస్పెక్టస్ నిండ 1974 సెప్టెంబరు 10 వ తేదీకన్న ముందుగా కర్నూలు మెడికల్ ఆఫీసు కౌంటరు, కర్నూలు వారికి అందునట్లు పంపాలి.

1974 ఆగస్టు 31 వరకు తమ ఇంటర్న్‌షిప్‌ను పూర్తిచేసే అభ్యర్థులు కూడా పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు దరఖాస్తులు పెట్టవచ్చు

ఉద్యోగాలలో వున్నవారు దరఖాస్తు చేయుదలచినచో ప్రొవర్ ఛానల్‌నుండి లైసెన్సు మెడికల్ సర్వీసెస్‌ద్వారా ముందుగా దరఖాస్తులు పంపుకోవాలి. గడువు మించిపోకుండా వుండటానికిగాను అడ్వాన్సు కాపీని ప్రిన్సిపాల్ కర్నూల్ మెడికల్ కాలేజీ, కర్నూలు వారికి పంపుకోవాలి.

అభ్యర్థులు ఏవైనా రెండు డిగ్రీలకు మరియు ఒక డిప్లొమాకు లేదా ఒక డిగ్రీ మరియు రెండు డిప్లొమాలకు అనగా మొత్తం మూడు కోర్సులకు మాత్రమేదరఖాస్తు చేసుకొనవ్వు. ఈ ఆఫీసు సప్లయిచేసిన ఫారంపై కాక యితర ఫారంమై ఎంపే దరఖాస్తులు పరిశీలింపబడవు.

ఉద్యోగాలలో వున్న అభ్యర్థులు సమర్పించే దరఖాస్తు పైభాగాన అడ్వాన్సు కాపీ అని తప్పనిసరిగా వ్రాయాలి.

రాష్ట్రపతి ఉత్తర్వు

1974 జులై 3 బుధవారం నాటి ఆంధ్రప్రదేశ్ గెజెట్ పార్టు I

ఎక్స్ట్రాక్షనరికి సప్లిమెంటుగా ప్రచురింపబడింది.

3) లోకల్ ఏరియా: (శ్రీ) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, మరియితర విద్యా సంస్థ (రాష్ట్ర) వ్యాపిత విశ్వవిద్యాలయం లేదా రాష్ట్ర వ్యాపిత విద్యాసంస్థ కానట్లయితే) రాష్ట్రప్రభుత్వ ఆజ్ఞమేరకు ఏర్పాటు చేయబడిన ఈ క్రింద నుదహరించబడిన ప్రాంతంలో వున్నట్టి దానిలో ప్రవేశార్థం అనంతపూర్, కడప, కర్నూల్, చిత్తూరు మరియు నెల్లూరు జిల్లాలతోకూడిన రాష్ట్రంలోని భాగాలు లోకల్ ఏరియా స్థానిక ప్రాంతంగా పరిగణింపబడుతుంది.

4) లోకల్ కాండిడేట్స్: స్థానిక ప్రాంతానికి సంబంధించి ఏ కోర్సులో నైనా చేరగోరే అభ్యర్థి ఈ క్రింది అర్హతలుంటే స్థానిక అభ్యర్థి (లోకల్ కాండిడేట్)గా పరిగణింపబడుతాడు.

(a) చివరిపారిగా తను పరీక్షకు కూర్చున్న విద్యా సంవత్సరంతో కలుపుకొని వరుసగా నాలుగు విద్యా సంవత్సరాల కాలంకన్నా తక్కువ కాకుండా ఆయా స్థానిక ప్రాంతంలోని విద్యాసంస్థ లేదా విద్యా సంస్థల్లో చదివినట్లయితే లేదా ఆయా సందర్భాన్నిబట్టి మొదటిగా క్వాలిఫైయింగ్ పరీక్షకు కూర్చున్నా; లేదా

(b) చివరిపారిగా పరీక్షకు కూర్చున్న విద్యాసంవత్సరంతో కలుపుకొని వరుసగా నాలుగు విద్యా సంవత్సరాల కాలంలో మొత్తంగాగానీ, ఏదో కొంత భాగంగానీ, లేదా ఆయా సందర్భాన్నిబట్టి మొదటిగా క్వాలిఫైయింగ్ పరీక్షకు కూర్చున్న కాలంలోగానీ ఏ విద్యాసంస్థలోనూ చదివినట్లయితే తను కూర్చున్న ఆయా క్వాలిఫైయింగ్ పరీక్ష లేదా ఆ సందర్భాన్నిబట్టి మొదటిగా కూర్చున్న పరీక్ష మొదలయిన తేదీకి ముందుగా నాలుగు సంవత్సరాలకన్నా తక్కువకాని కాలం ఆ స్థానిక ప్రాంతంలో నివసించి వున్నట్లయితే.

ఈ పేరాగ్రాఫ్‌కు సంబంధించి:

(i) "విద్యాసంస్థ" అనగా విశ్వవిద్యాలయం లేదా రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయం లేదా యితర పాలికార సంస్థచే గుర్తింపబడిన మరే యితర విద్యాసంస్థకాని;

(ii) ఏదైనా కోర్సులో ప్రవేశానికి సంబంధించి "రెసిడెంట్ క్వాలిఫైయింగ్ ఎగ్జామినేషన్" అంటే ఆ కోర్సులో ప్రవేశానికి కనీస విద్యార్హతగా నిర్ణయించబడిన పరీక్షలో ఉత్తీర్ణత;

(iii) అభ్యర్థి చదివిన వరుసగా విద్యా సంవత్సరాల లెక్కలు కలుపుకొంటున్నప్పుడు ఏ పరీక్షలోనైనా తప్పినందువల్ల చదువు ఆగిపోయిన కాలం ఏదైనావుంటే అది లెక్కలోకి తీసుకోబడదు.

ప్రిన్సిపాల్,
కర్నూల్ మెడికల్ కాలేజి, కర్నూల్.

తాడూ బొంగరంలేనివా మితవాద శక్తులు?

మహాశయా!

"ఏన్నన్న చెప్పినదే చేదవుని" తెలుగులో సామెత. మోటూరివారు చెప్పినదే తెలివిగా అనుకొనడము ఎలా ఉందంటే నూతిలోనికన్న మొత్తం ప్రపంచమంతా ఆ నుయ్యే అనుకొన్నట్లుంది.

చైనా కమ్యూనిస్టు పార్టీని నమ్ముకొని భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీని ముక్కలు చేసినారు. కొద్ది కాలములోనే అసలయిన, నకిలయిన కమ్యూనిస్టులు, భారతదేశ సుపుత్రులు అని పొగిడిన పెకింగ్ రేడియో వీరికి నయాగారాజనిస్తులని ముద్దుపేరు పెట్టింది. దానితో వెనకటితరిగి భారతదేశంలో అసలు గూడ గుర్తింపబడని సోవియట్ కమ్యూనిస్టుపార్టీని కోరగా ఒక దేశములో ఒక కమ్యూనిస్టుపార్టీయేగాని రెండు కమ్యూనిస్టుపార్టీలను గుర్తించే ప్రశ్నలేదని సమాధానముతో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని దానిలో భాగంగా ఉన్న భారత కమ్యూనిస్టుపార్టీని రెండవ ప్రక్కన చైనాను మార్క్సిజం, లెనినిజం అనుద్రోహం చేస్తున్నారంటూ పర్లి మొగ్గలు వేయడము మొదలు పెట్టింది మార్క్సిస్టు పార్టీ. అసలయిన, నకిలయిన మార్క్సిజము, లెనినిజమును భారతదేశములోని మార్క్సిస్టుపార్టీ ఒక్కటే ఆదరిస్తోందని చెబుతున్నారు హనుమంతరావుగారు. ఎంతటి అహంభావము!

వారి ప్రాంతాలు ఎలా వున్నాయో మాకంటే ఇటీవల ఇక్కడకు విచ్చేసిన ట్రిబ్యూన్ ఇండిపెండెంట్ పార్టీయే బోధపరిచాయి. కాంక్షిస్తుండగా ఇంకా దేశములో ప్రతిపక్షమను ఎందుకుంటారో" అని ఎత్తిచూపాడు.

"సోవియట్ రివిజనిస్టు నాయకులు వదలని వారిస్తున్నా వినకుండా అమెరికన్ సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రతిపాదనకు విజయసాధనగా నడిచేసిన మహనీయుడు హోచిమిన్"

వియత్నాం పోరాటంలో చేసిన సహాయమునకు హోచిమిన్, వియత్నాం కమ్యూనిస్టు పార్టీ సోవియట్‌ను వేనోళ్ళపొగుడుతూ జేజేలు అర్చిస్తుంటే వియత్నాం పోరాటంనకు: మొదట్లో ఏదో అడ్డుపడినంటున్నాడు. హానుమంతరావుగారు.

మోటూరువారు వ్రాస్తూ "తాడూబొంగరములేని వాడో, బలహీనంగావున్నవాడో ఇంకా ప్రమాదకరమైన మాటలు మాట్లాడుతున్నాడు గమనించనిలు నెత్తికెక్కించుకొన్న దయ్యాన్ని అలాగే కూర్చోబెట్టుకుందామన్న వారవే మితవాద కమ్యూనిస్టులని" అని లేర్చిపారవేశాడు.

మితవాద పార్టీలకు తాడు బొంగరము లేని వాడుగాను, బలహీనంగా ఉన్నవాడుగానూ అయిన అవగాహన కావచ్చు, కాని యథార్థ పరిస్థితిని చూచినట్లయితే ఆ అవగాహన ఎంత తప్పో అర్థమవుతుంది.

భారత దేశములో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌లో జనసంఘ్ నాయకత్వాన ఉన్న మితవాద శక్తులు జనసంఘము, స్వతంత్ర పార్టీల వంటి అభివృద్ధి నిరోధకపార్టీలు వారసులున్నట్లు కాదు బొంగరము లేనట్టేనంటూనా? ఒరిస్సాలో బిజూ ఎట్నాయక్ నాయకత్వాన ఉన్న రాజాలు, మహారాజాలు భూస్వామ్య వర్గాలు, బలహీనమైనవారే నంటూనా? మొన్నటి ఎన్నికలలో ఉత్తర ప్రదేశ్, ఒరిస్సాలలో ఆయా మితవాద అభివృద్ధి నిరోధకుల బలమెంత? అతివాద శక్తుల బలమెంత?

గుజరాత్‌లో అధిక ధరలను వ్యతిరేకంగా విద్యార్థులు తీసుకొన్న న్యాయమైన పోరాటమును ఆంధ్రప్రదేశ్‌లో ముల్కీ నిబంధనపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అవకాశంగా తీసుకొని రెండు రాష్ట్రాలలోను మితవాద, అభివృద్ధి నిరోధకులు, స్వతంత్ర జనసంఘము, సిండికేట్‌లాంటి వార్టీలు, మిల్లర్లు, బ్లాక్‌మార్కెట్టుదారులు, విదేశీఏజంట్లు అందరూ కలిసి అసెంబ్లీ అసంతృప్తి చేయించిన వారిని బాడుబొంగరము లేనివారుగా నను, బలహీనులుగా నను చూపడము రాజకీయ విజ్ఞత అనిపించుకొంటుందా?

పోనీలెండి తిరిగి ఆ శక్తులే గుజరాత్ మార్గమే మా మార్గమనుటూ బీహార్‌లోకూడా జయప్రకాష్ నారాయణ్ అభివృద్ధి నిరోధకులందరూ జనసంఘము, స్వతంత్ర పార్టీ, భూస్వామ్యవర్గాలు పెద్ద ఉద్యమాలు నడుపుకొన్నారు గదా? అక్కడ ఏ జనసంఘ కూటమి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వగైరా రాష్ట్రములలో ఈ మితవాద శక్తులు దుమదూషణం అరద్దమంటారా? ఆయా రాష్ట్రాలలో అణచవంటి ఉన్మాదులు రావంటారా?

మీరు వ్రాసినట్లుగా "ఆర్థిక సంక్షోభము తీవ్రతరమైనపుడు, రాజకీయ సంక్షోభము పాలకవర్గాన్ని ఎదుర్కొన్నపుడు అసంతృప్తి చెందిన ప్రజానీకాన్ని, పక్షపాత పోరాటాలవైపుకు నడిపడానికి పక్షపాత పార్టీలు నిజమైతే ఆ అసంతృప్తిని పాసిస్టు శక్తులే దుర్వినియోగించుకొంటాయి. ఇది చరిత్ర నేర్పిన గుణపాఠము."

పరిగా భారత దేశములో అదే పరిస్థితి ఉంది. గుత్త పెట్టుబడి దారులు, భూస్వామ్య శక్తులు, కాంగ్రెసులోనున్న అభివృద్ధి నిరోధకులు ఎక్కడ పార్టీలు, పాలమాన్య వాద ఎజంట్లతో కుమ్మక్కై నేరుగా అధికారములు హస్తగతము చేసుకో జూస్తున్నాయి.

చరిత్ర నేర్పిన గుణపాఠమును తీసుకొని అతివాద పార్టీలు, శక్తులు, దేశాభివృద్ధిని కోరేవారు ఏ పార్టీగానున్నా కాంగ్రెసులో నున్నవారితోసహా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య, ఉద్యమాన్ని నడపాలి. ఇటువంటి పోరాటాల ద్వారా అత్యధిక ప్రజానీకాన్ని మనవైపు రాబట్టాలి. ఇదొక్కటే మార్గము అదే దారులు ఎంత వెదికినా అనే మార్క్సిజం లెనినిజం అనిపించుకోదు.

కమ్యూనిస్టుపార్టీని ముక్కలుచేసి వారు ఇటువంటి ఎన్నో నాటినుండి భారత కమ్యూనిస్టుపార్టీపై అవగాహనలోనే నిర్దిష్టమైన విలక్షణ కలిగిన పాలసీతో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటాలు నడుపుతోంది.

పోనీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మేము పోరాడినది. భారత కమ్యూనిస్టుపార్టీ పోరాడినది ఒక్కటైనా చూపించగలరు కదా? కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాసంఘటనమన్యాలపై సమీకరించుటలోగాని, పోరాటాలు నడుపుటలోగాని, ప్రజాసంఘాలను నిర్మించుటలోగాని, కార్మిక వర్గాన్ని సంఘటిత పర్చుటలోగాని ఎక్కువగా కృషి చేసింది భారత కమ్యూనిస్టుపార్టీయా లేక మార్క్సిస్టు పార్టీయా? యథార్థాన్ని ఒప్పుకోగల్గితే కమ్యూనిస్టుపార్టీయే నడిపిందని చెప్పుకోవచ్చు. దాని వలనే భారతదేశ మొత్తంగా కమ్యూనిస్టుపార్టీ రోజు రోజుకు బలపడుతోంది.

భారత కమ్యూనిస్టుపార్టీకి చుక్కానిగా ముందుండి సూత్రబద్ధమైన, నిలకడ గలిగిన పాలసీతో నడుపుచున్న జనరల్ సెక్రటరీ శ్రీ ఉండ్రి రాజేశ్వరరావు గారికి ప్రచండ కమ్యూనిస్టు ఉద్యమానికి తలమానికమైన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు బ్రెజ్నేవ్ బ్రెజ్నేవ్ తెలిసిన వెంటనే భారత కమ్యూనిస్టుపార్టీ, కార్మికవర్గము, దేశాభివృద్ధి కోరే ఆశేష ప్రజానీకము ఎంతో గర్విస్తున్నారు.

భూపతిరాజు సుబ్బరాజు, కార్యదర్శి
వట్టిపు గోదావరి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రభుత్వరంగంలోని రెండు పెద్ద పరిశ్రమల విస్తరణ

కేంద్రం పరిశీలిస్తున్నట్లు శ్రీ బసిరెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 30

హైదరాబాద్‌వద్దగల భారత్ హెవీ ఎలక్ట్రికల్స్, విశాఖపట్నంవద్దగల భారత్ హెవీ వేస్ట్స్ అండ్ ప్లేట్స్ ప్రభుత్వరంగ పరిశ్రమలను విస్తరించడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాష్ట్రపరిశ్రమల మంత్రి శ్రీ సి. బసిరెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో కొత్తపరిశ్రమలు నెలకొల్పేందుకు అవకాశాలను కనుగొనేందుకై ఢిల్లీలో 10 రోజులపాటు వుండి నిన్న ఇక్కడకు తిరిగి వచ్చిన శ్రీ రెడ్డి ప్రభుత్వ రంగంలోనియా రెండు పెద్ద ప్రాజెక్టులను విస్తరించాలనే ప్రతిపాదనను గురించి కేంద్ర మంత్రి శ్రీ టి. ఎ పాయ్ తనకు చెప్పినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత వనరుల పరిస్థితి కొత్త పరిశ్రమలు నెలకొల్పేందుకు అవకాశం కల్పించేదిగా లేదని శ్రీ పాయ్ అన్నారని చెప్పారు.

విశాఖపట్నంలోఉక్కుకర్మాగారానికి అదనపు విద్యుత్ కేటాయించడంలో కేంద్ర యిబ్బందిని కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవ్యా వ్యక్తం చేసినట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిపావావు చేసిన 11 చిన్న ఉక్కుకర్మాగారాలలో వచ్చే మూడింటి విషయం స్పష్టంగా వున్నట్లు తాను ఢిల్లీలో ఉన్నకాలంలోనే అరిసిన ఉత్తరాలు చూపించినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రంలో ప్రతిపాదించబడిన మూడు సిమెంటు ఫ్యాక్టరీలకై సిమెంటు కార్పొరేషన్ ఎంత త్వరలో ప్రారంభిస్తుందని పార్లమెంటు వాయిదా తీర్మానంపై చర్చ సందర్భంగా కార్మికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపుతున్నారు.

రాష్ట్రంలో మెర్సిన్ ఎలక్ట్రికల్స్ పరిశ్రమ ఎర్పాటుకై స్థలాన్ని పరిశీలించేందుకు కేంద్ర మంత్రులు అంగీకరించారని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

గుంటూరువద్ద క్రిమిసంహారక మందుల ఫ్యాక్టరీ నెలకొల్పేందుకు ప్రైవేట్ రంగ స్వామ్యం దరఖాస్తును కూడా ఆమోదించేందుకు కేంద్రం సుముఖంగా వుందని ఆయన చెప్పారు.

"ప్రజాతంత్ర" ఆవిష్కరణ

హైదరాబాదు, ఆగస్టు 30

ఇంట నగరం నుండి తెలుగులో ప్రచురింపబడుతున్న సామాజిక వారపత్రిక "ప్రజాతంత్ర" ప్రారంభ సంచికను ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించారు.

ఆవిష్కరణోత్సవానికి ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సుప్రసిద్ధ పీరియాడికల్స్ అధ్యర్యాన ఈ పత్రికను ప్రచురిస్తున్నారు.

"ప్రజాతంత్ర"ను ప్రచురించడంలోగల ఉద్దేశ్యాలను, ఆశయాలను మేనేజింగ్ ఎడిటర్ శ్రీ ఎ. వి. రావు తన స్వాగతోపన్యాసంలో వివరించారు.

పత్రిక ఎడిటర్ శ్రీ రాజేంద్ర వందన సమర్పణ చేశారు.

భారత్‌లో '71 నుండి మిసిలీల ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 30

భారత్‌లో సర్ఫేస్ టు సర్ఫేస్ మిసిలీలు టాంకు విధ్వంసక మిసిలీలను 1971 నుండి ఉత్పత్తి చేస్తున్నామని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జి. ఎ. అహ్మద్‌కు సమాధానంగా ఉత్పత్తుల మంత్రి శ్రీ ఉక్లా నేడు రాజ్యసభలో చెప్పారు.

విదేశీ సహకారంతో జరుగుతున్న ఈ ఉత్పత్తి వివరాలను వెల్లడించడం దేశ ప్రయోజనాలదృష్ట్యా మంచిదికాదన్నాడు.

Latest Arrivals

SCIENCE & TECHNOLOGY.

1. Atlas of Orthopaedic Stomatology	-V. Kurlyandsky	646	25-00
2. The Structure of Matter	-M. Karapetyants, S. Drakin	334	5-75
3. Physical Chemistry (Volume - 1 & 2)	—	—	17-00
4. An Aid to Solving Problems in Strength of Materials	-I.N. Mirolyubov & Others	478	6-50
5. Foundation Soils and Substructures	-N. Tsytovich & Others	392	7-40
6. Building Materials and Components	-A. Komar	480	7-90
7. Electrical Measurements	-V. Popov	310	4-15
8. Lasers and Their Prospects	-N. Sobolev	247	2-40

ARTS:

1. Moments of Happiness		138	15-00
2. We Live in the U S S R			17-00
3. Ulyanovsk - Lenin's Birthplace			2-65
4. Above the Clouds			2-50
5. Kiev (A set of 16 picture post cards)			1-75
6. Tbilissi			2-65
7. Kishinev			3-50
8. Lvov			2-65

AIDS FOR RUSSIAN LANGUAGE STUDIES:

1. Fables Tales Stories	-L. N. Tolstoi	121	0-80
2. English - Russian Dictionary and Reference Book of Computer Terms in Exploration Geophysics	-V.P. Nikolaev, V.B. Tsukernik	336	6-70
3. Modern English - Russian Dictionary of Radio Electronics		448	9-80

Available with All leading Book-Sellers. For further particulars please contact.

VISALAANDHRA PUBLISHING HOUSE, VIJAYAWADA-2.
VISALAANDHRA BOOK HOUSE, HYDERABAD.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పి.డబ్ల్యు.డి. భవన రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు నెం. 23.D4-74-75. తేది 18-8-74

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి, భవన రహదార్ల శాఖ, కాకినాడవారిచే సీలుచేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ పి.డబ్ల్యు.డి.లో నమోదుచేసుకుని పనిచేయుటకు అర్హతగలిగి చెందిన కంట్రాక్టర్లు మరియు పేరుపొందిన కంపెనీలవద్దనుండి కోరబడుతున్నవి. టెండర్లు 4-10-1974 తేదీ సాయంత్రం 3 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజున 3-30 గంటలకు టెండర్లు తెరవబడును.

టెండరు నెంబరు	పని పేరు	ప్రదేశ పరావత్తుసొమ్ము: బలాసు లేక డిమాండు డ్రాఫ్టు	ప్రదేశ పరావత్తుసొమ్ము: బ్యాంకు గ్యారంటీ	పరావత్తు సొమ్ము ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భాతాకు కట్టవలసినది.	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో	పని పూర్తి చేయు కాలము	పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు
1.	భీమవరము ఏలూరుపాడురోడ్డు కి. మీ 4 నుండి 18 వరకు బి. టి రెన్యూలు కోట్ చేయుటకు.	రూ. 4000/-	రూ. 2,700/-	పైపలు డివిజను భీమవరం	రూ.పై. 61.50	9 మాసములు	మూడవ తరగతి మరియు ఆ పై తరగతి కంట్రాక్టర్లు

2. టెండరు పత్రములకొరకు దరఖాస్తులను తి. 23-9-74 వరకు తీసుకొనబడును.

3. టెండరు షెడ్యూలుఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో 884 పి. డబ్ల్యు రెమిటెన్సెస్ III అండర్ రెమిటెన్సెస్ జమకట్టి పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి భాతాకు, జమచేసి, చలాను రిజిస్ట్రేషన్ తాలూకు ధృవపత్రములు నకలుతోకూడా సంపర్పవలెను. క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టులుగాని, పోస్టలు ఆర్డర్లుగాని పైనుదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచేత జమకట్టి, జతపరచినవి మాత్రమే అంగీకరింపబడును.

4. టెండరు పత్రములకొరకు దరఖాస్తులను తి. 23-9-74 తేదీలోగా పంపినవారికి తి. 28-9-74 తేదీనుండి ఆఫీసు పనిచేయు దినములలో గం॥ 10-30 నుండి సాయంత్రము 5 గంటలవరకు నూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి, భవన రహదార్ల శాఖ కాకినాడవారి ఆఫీసులో టెండరుపత్రములు లభ్యమగును, టెండరు పత్రములు పోస్టుద్వారా పొందగోరువారు అప్లికేషన్‌తోబాటు 25 సెం. మీ × 40 సెం. మీ. సైజుకలిగివున్న పరిమాణం స్టాంపులుఅంటించి, చిరునామా వ్రాసి జతపరచినూ పంపబడును. పోస్టులోపంపిన టెండరు పత్రములు, ఏ కారణము చేతనైననూ చేరకపోయినూ, ఆలస్యమైననూ నూపరింటెండింగు ఇంజనీరువారికి ఎట్టిబాధ్యతాలేదు.

5. నూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణమును తెలుపనవసరము లేకయే, ఏ టెండరునైననూ తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు.

6. ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రములకొరకు జమచేసిన సొమ్ము వాపసు చేయబడదు.

(సం.) టి. కృష్ణమూర్తి,
నూపరింటెండింగు ఇంజనీరు, P. W. D.,
భవన రహదార్ల శాఖ, కాకినాడ.

విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రామచంద్రరావు, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 R. No. 1338/57.